47మంది విద్యార్థులు అస్వస్థత

కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ జనవరి 29 (వుదయం ప్రతినిధి)

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం స్కూల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ లో 47 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యాయి.నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , అసమర్థ ఎంపీ, ఎమ్మెల్యే, ఈ నారాయణఖేడ్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారాని నియోజకవర్గంలో పూట పూట ప్రతి పాఠశాలలో రెసిడెన్షియల్ స్కూళ్లలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ఏ రోజు కూడా ఈ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు అని. వీళ్లకు విద్యార్థుల ప్రాణాల కంటే వాళ్ల జెబుల్లో డబ్బులు నింపుకోవడం ముఖ్యమనిగతంలో ఇదే వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి భవనం పై పెచ్చు పడి విద్యార్థులకు తీవ్ర గాయాలు అయినాయని గుర్తు చేశారు.విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి ఉండి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని తెలిపారు. ఈనియోజకవర్గంలో ఎంపీ,ఎమ్మెల్యే ఉండి విద్యార్థులు గురించి విద్యా వ్యవస్థ గురించి పట్టించుకున్న పాపాన పోలేదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మనూర్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ రావు పటేల్, సర్పంచ్ వెంకటేశం,మాజీ సర్పంచులు సంగప్ప, సాయిలు, రాజు నాయక్, మండల పార్టీ యువత అధ్యక్షుడు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు సత్యం,సాయిలు,రాములు, చింటూ నరేష్, రాములు, అంబదాస్,లక్ష్మణ్,శ్రీను,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

బాల బాలికలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

నారాయణపేట టౌన్ జనవరి29(వుదయం ప్రతినిధి)

బాల బాలికలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ అశోక్ శ్యామల అన్నారు.ఆపరేషన్ స్మైల్ XII లో భాగంగా స్మైల్ టీం పోలీస్ డిపార్ట్మెంట్, చైల్డ్ లైన్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్, స్వచ్ఛంద సేవ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లలో కృష్ణ మండలంలోని వివిధ ఇటుక బట్టీల నుండి మహారాష్ట్ర, ఒడిస్సా కు చెందిన ముగ్గురు పిల్లల్ని రెస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (ట్రెడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బ్రాంచ్) ముందు పోలీసులు హాజరు రిచారు.ఆ పిల్లల్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు తల్లి దండ్రులకు, ఇటుక బట్టి ఓనర్లకు కౌన్సిలింగ్ చేసి పిల్లలని ఓల్డ్ పెట్టాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఆపరేషన్ స్మైల్ ప్రతి సంవత్సరం జనవరి నెలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తప్పిపోయిన పిల్లల కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చి పనిలో ఉన్న వారిని రక్షించాలని ముఖ్య ఉద్దేశంతో అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకొని ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.నారాయణపేట జిల్లాలో 70 మంది పిల్లల వరకు ఇటుక బట్టీలలో, వివిధ బైక్ షాప్ లలో, ఇతర పని ప్రదేశాల నుండి పోలీస్ లు పట్టుకున్నట్లు తెలిపారు. వారి పునరావాసం కోసం సిడబ్ల్యూసీ వారు జిల్లా బాలల సంరక్షణ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు.

నారాయణపేట జిల్లాకు ఒడిస్సా, మహారాష్ట్ర, జార్ఖండ్,గద్వాల్ జిల్లా నుండి ఎక్కువ వలస వచ్చి పిల్లలు పని చేస్తున్నట్టు చైర్ పర్సన్ తెలిపారు. సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో పిల్లలను పనికి పెట్టుకుంటే వారి పైన చైల్డ్ అండ్ అడలిసెంట్ లేబర్ చట్టం(ప్రోవిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్) 2016 ప్రకారం రెండు సంవత్సరాలు కఠినమైన శిక్ష పడుతుందని తెలిపారు తెలియజేశారు.జిల్లాలో ఎక్కడైనా పిల్లలు పని చేస్తుంటే 1098 చైల్డ్ లైన్ కీ సమాచారం అందించాలని చెప్పారు. సమాచారం అందిన వెంటనే 2 గంటల్లోపు రెస్క్యూ చేస్తామని తెలిపారు.

నామినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, జనవరి 29 (వుదయం ప్రతినిధి) :

2వ సాధారణ మున్సిపల్ ఎన్నిల నేపథ్యంలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.గురువారం పట్టణంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉప సంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రంగధాంపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కెసిఆర్ నగర్ బస్తీ దవాఖానలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సిద్దిపేట జనవరి 29 (వుదయం ప్రతినిధి) :

సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.విద్యార్థులకు వడ్డించిన బిర్యానీ అన్నం, ఆలుగడ్డ–టమాటా కూరను పరిశీలించిన కలెక్టర్, కూరలో నీటి శాతం అధికంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా పలచటి కూరలు వండితే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు.విద్యార్థుల హాజరు ప్రకారం రోజువారీగా ఆహార పదార్థాల కొలతలు పాటిస్తూ, వంట పూర్తయ్యే వరకు పర్యవేక్షణ బాధ్యత ఉపాధ్యాయులదేనని సూచించారు. భోజనం సమయంలో విద్యార్థులు లేవకుండా, వారు కూర్చున్న చోటుకే మరల అన్నం, కూరలు వడ్డించాలని వంట సిబ్బందికి ఆదేశించారు.కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించి, రుచికరంగా, అందరికీ కడుపునిండా సరిపడేలా భోజనం సిద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ కూడా మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలిస్తూ మెనూ పాటించాలని సూచించారు.అదేవిధంగా అర్బన్ మండలం కెసిఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల అమలును పరిశీలించారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో మెడికల్ ఆఫీసర్ మరో పీహెచ్సీకి వెళ్లినట్లు సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు.అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలనలో నర్సింగ్ స్టాఫ్ బాలమణి ఒక్కరే విధుల్లో ఉన్నారని, సపోర్టింగ్ స్టాఫ్ రమ్య గైర్హాజరైనట్లు గుర్తించిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్ఓను ఫోన్ ద్వారా ఆదేశించారు.

అసహనం మా ఆవేదన!

పార్టీ కోసం కష్టపడ్డది పరిగణలోకి తీసుకోవడం లేదుఎండనక వాననక కష్టపడ్డ కార్యకర్తలకి నోఛాన్స్ బ్బున్నోళ్లకే టికెట్పార్టీ కోసం కష్టపడడం జాన్తానైమున్సిపల్ బరిలో ఉండాలంటే ఖర్చు పెట్టాల్సిందేప్రధాన రాజకీయ పార్టీలపై కార్యకర్తల గుర్రుఆర్థికంగా ఉన్న అభ్యర్థుల వైపే పార్టీల మొగ్గు

గద్వాల జనవరి 29 (వుదయం ప్రతినిధి)

పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది. పార్టీకి కి బలం.. బలగం కార్యకర్తలే.. కష్ట కాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నవారిని మరిచిపోం... అంటూ' నాయకుల ఊక దంపుడు ఉపన్యాసాలన్నీ వట్టి మాటలేనని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముందు వచ్చిన చెవుల కంటే వెనక వచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు మొదటి నుంచి పార్టీలో ఉన్నవారిని మొండిచేయ్యే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండనక.. వాననక పనిచేసినవారికి జోగులాంబ గద్వాలజిల్లాలోని 04 మున్సిపాలిటీ ల్లో కౌన్సిలర్ కోసం పోటీకి నిలుస్తున్న ఆయా పార్టీ కార్యకర్తలకు టికెట్ ఇవ్వకుండా డబ్బున్న వారికే టికెట్ ఇస్తామని పార్టీ నాయకులు తెలపడంతో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బరిలో ఉండాలనుకుంటున్న ఆశావహులు లెక్కలేసుకుంటున్నారు. కౌన్సిలర్ గెలవాలంటే డబ్బులు ఖర్చుపెట్టే నాయకులను బరిలో దింపే ఆలోచనల్లో ప్రధాన పార్టీలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం వారం ఎన్నికల షెడ్యూల్ సైతం విడుదల చేసింది. నామినేషన్ల ప్రక్రియ కూడా షురూవైంది. కానీ ఇప్పటికి ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక ఇంకా గంధరగోళంగానే ఉంది. ఎండనక, వాననక కష్టపడ్డ కార్యకర్తలకి టికెట్టు లేదంటూ ఆయా రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలకి తెలపడంతో కార్యకర్తలు చీ చిల్లర రాజకీయం అంటూ ఆయా పార్టీల నాయకులపై గుర్రుమంటు పడంతో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బరిలో ఉండాలనుకుంటున్న ఆశావహులు లెక్కలేసుకుంటున్నారు. కౌన్సిలర్ గెలవాలంటే డబ్బులు ఖర్చుపెట్టే నాయకులను బరిలో దింపే ఆలోచనల్లో పలు పార్టీలు ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని పార్టీలు కూడా ఆర్థికంగా బలంగా ఉన్న నాయకుల వైపే మొగ్గుచూపించే వాతావరణం కనిపించడంతో పార్టీ కోసం పని చేసిన వారు పార్టీ కోసం షాడోగా పనిచేసిన వారికి పార్టీ టికెట్ ఇవ్వమని ఆయా పార్టీల నాయకులు చెప్పడంతో ఈ చిల్లర రాజకీయం కోసమేనా మేము ఇన్ని రోజులు కష్టపడిందని నెత్తి నోరు కొట్టుకొని కార్యకర్తలు బాధపడుతున్నారు. అన్ని పార్టీలతో పాటు ఇతర పార్టీల వైపే చూస్తున్నాయి. అన్నిపార్టీలతో పోలిస్తే అర్థబలం, అంగబలంలో అధికార పార్టీకి అందరి కన్నా మెరుగ్గా ఉంది. బీఆర్ఎస్, బీజేపీలు కూడా డబ్బులున్నోళ్లనే బరిలో నిలిపేలా ఏర్పాట్లు చేస్తోంది భావిస్తోంది.

ఏదేమైనా ఈసారి మున్సిపాలిటీలపై అధికార కాంగ్రెస్ జెండా ఎగరాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. ఎన్నికల ఖర్చులో కూడా బిఆర్ఎస్, తన పార్టీలు ఏ మాత్రము తగ్గకుండా నిధుల సమీకరణ ఇప్పటికీ సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

అభ్యర్థుల్ని తట్టుకోవాలంటే పార్టీ ఇచ్చే నిధులతో పాటు ఆర్థికంగా బలంగా ఉన్న వారినే బరిలో నిలపాలని అన్ని పార్టీలతో పాటు ఇతర పార్టీలు భావిస్తున్నాయి.డబ్బు సమకూర్చుకునే పనిలో ఆశావహులువచ్చే నెల 11 ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ రిలీజ్ అయి నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఎన్నికల్లో పోటీచేయాలని భావిస్తున్నవారు డబ్బులు సమకూర్చే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ రావడంతో ఖర్చుల కోసం డబ్బులను సర్దుబాటు చేసుకోవాలని అనుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి పంచాయతీ ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి ఖర్చు తడిసి మోపెడైంది. కనీసం 500 మంది ఓటర్లు లేని పంచాయతీల్లో కూడా అభ్యర్థుల ఖర్చు రూ.5 లక్షలు దాటింది. ఈ లెక్కన మున్సిపల్ ఎన్నికలు మరింత కస్తీగా ఉండనున్నాయి. ఒక్కో వార్డులో సగటున 2,200 జనాభా ఉంటే కనీసం 1800 పైగా ఓటర్ల ఉండే అవకాశం ఉంది. దీంతో మెజారిటీ వార్డుల్లో పోటీలో ఉండే ఒక్కో అభ్యర్థికి సుమారుగా రూ.40 లక్షల కన్నా ఎక్కువగా ఖర్చయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రధాన పార్టీలు, పార్టీ కోసం పని చేసిన వారిని పక్కకు నెట్టి ఓటర్లకి డబ్బులు ఖర్చు పెట్టి, మద్యం ఇచ్చి ఓట్లు వేసుకునే వారికి ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయా పార్టీల కార్యకర్తలు వాపోతున్నాడు.

ఇప్పటికైనా ప్రధాన పార్టీలు పార్టీ కోసం కష్టపడిన వారికి టికెట్ ఇవ్వాలని డబ్బులు ఖర్చు పెట్టే వారిని పక్కకు నెట్టాలని కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావహులు కోరుకుంటున్నారు.

వనరులను కాపాడు కోవడం అందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్

గద్వాల జనవరి 29 (వుదయం ప్రతినిధి)

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని, నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. కేంద్రీయ భూగర్భ జల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నదీ జలాల అభివృద్ధి, గంగా పునరుజ్జీవ విభాగం ఆధ్వర్యంలో గురు వారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని సంబంధిత శాఖల ఇంజనీర్లు, క్షేత్ర, సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాలను సంరక్షించు కోవడంపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక మంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధిత శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తారని, వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలు కావడానికి జల వనరులను కాపాడుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి, నిర్వహించడానికి ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడు తుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టు లను నిర్మించినది జలాలను ఒడిసి పట్టుకున్నట్టే, అంతరించిపోతున్న భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, తదితర నిర్మాణాలు ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వేసవిలో నల్లాల ద్వారా నీటి సరఫరా తగ్గిపోతోందని అలాంటి సమయంలో భూగర్భ జలాలను వినియోగించుకో వడానికి అవకాశం ఉందన్నారు. విదేశా ల్లో నీటి సంరక్షణకు అనుసరిస్తున్న పద్ధతులు సాంకేతికతతో ముడిపడి ఉంటాయని, మనదేశంలోనూ ఈ విషయంలో పెద్ద ఎత్తున అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు, ఇలాంటి శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలు సద్వినియోగం చేసుకొని జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లా డుతూ కృష్ణ, తుంగభద్ర నదుల మధ్యన ఉన్న మన జోగులాంబ గద్వాల జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షిం చుకోవడానికి నదుల నీటి వినియోగంపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లా లన్నారు. జిల్లాలోని ప్రజలకు భూగర్భ జలాలను కాపాడుకునే విష యంపై శిక్షణ తీసుకున్న వారందరూ అవగాహన కల్పించాలని సూచించారు. సీజీడబ్ల్యూబి (సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు) రీజనల్ డైరెక్టర్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరం గా భూగర్భ జలాలను కాపాడుకోవడం, వీటికి ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. భూగర్భ జలాలను కాపాడుకునే విషయంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని, ఫలితంగా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం కలుగు తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రీయ భూగర్భ జలమండలి ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను, జిల్లా రీఛార్జ్ మ్యాపులను అతిథులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిజిడబ్ల్యూబి శాస్త్రవేత్తలు మాధవ్, వెంకటగిరి, యాద య్య, జిల్లా భూగర్భ జల శాఖ డీడీ మోహన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా కొప్ప అంజయ్య

వెల్దండ జనవరి 29 (వు దయం ప్రతినిధి)

మండల మాదిగల ఐక్య వేదిక కార్యనిర్వహక కమిటీ అధ్యక్షుడిగా అజిలాపూర్ గ్రామానికి చెందిన కొప్పు అంజయ్య ను నియమిస్తూ మండల ఐక్య వేదిక వ్యవస్థాపక కమిటీ నాయకులు జయప్రకాష్, నక్కరకంటి శ్రీనివాస్,కొయ్యాల పుల్లయ్య, తక్కళ్ళపల్లి శేఖర్,గుద్దటి ప్రభాకర్,దార్ల కుమార్,తాండ్ర జంగయ్య,దుబ్బ నాగేష్ లు జారీ చేసిన ఉత్తర్వులను మాదిగల ఐక్య వేదిక నాయకులు గురువారం కొప్పు అంజయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కొయ్యాల పుల్లయ్య,నాయకులు కొమ్ము అంజయ్య, పోలే వెంకటయ్య, ఈదుల పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో కల్వకుర్తి అగ్ర స్థానంలో నిలుస్తుంది

ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

కల్వకుర్తి జనవరి 29 (వు దయం ప్రతినిధి)

కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు గురువారం పట్టణంలో ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మైనార్టీ నాయకులు ఖలీల్ బాయ్ కుదుస్, తోపాటు మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు కల్వకుర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బాలాజీ సింగ్,

ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమాకాంత్, పూల్ సింగ్ నాయక్, శ్రీనివాస్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అంధించండి

దమ్మ పేట మండల బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్‌లు

దమ్మపేట జనవరి 29 (వుదయం ప్రతినిధి):

దమ్మపేట మండలం బి.ఆర్ఎ.స్ పార్టీ సర్పంచ్‌లు తో కలిసి దమ్మపేట ఎం.పీ.డీ.ఓ,మరియు ఎం.ఆర్.ఓ,ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో భూ సమస్యలు పరిష్కరించి , పట్టా పాస్‌బుక్ లు మంజూరు చేయాలనీ ఎం.ఆర్.ఓ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దమ్మపేట మండలం దమ్మపేట మండలం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం,మండల రెవెన్యూ కార్యాలయలలో ఎం.పీ.డీ.ఓ శ్రీ రవీందర్ రెడ్డి ,దమ్మపేట మండల నుతన ఎం.ఆర్.ఓ రామ్ నరేష్ యాదవ్ గార్లను వారి చాంబర్లు లో కలిసి పుష్పగుచ్ఛాలు అంధించి శాలువాలు తో అధికారులను సత్కరించిన దమ్మపేట మండల బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్‌లు .ఈ సంధర్భంగా నుతనంగా ఎన్నికాబడిన గ్రామ పంచాయితీల సమస్యలు అధికారుల దృష్టికి తిసుకోని వెల్లారు...గ్రామల అభివృద్ధికి తోడ్పాటు అంధించాలని కొరారు.వెంటనే పంచాయితీ రాజ్ నిధులు మంజూరు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో కొమ్ముగూడెం సర్పంచ్ శ్రీమతి సోయం సత్యవతి, పాత్రెలగండి సర్పంచ్ శ్రీమతి కొమరం సుశీల ,తాటిసుబ్బన్నగూడెం సర్పంచ్ శ్రీమతి

సవలం.స్వాతి గున్నేపల్లి సర్పంచ్ శ్రీమతి తొగత్త.అనిత పెద్ద గొల్లగూడెం సర్పంచ్ శ్రీ యట్ల రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు

ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు భూమి పూజ

కొండపాక 29 (వుదయం ప్రతినిధి) :

మండలపరిధిలోని ఉమ్మడి వెలికట్టగ్రామ పంచాయితీ లోని ఆరెక్షత్రియ సంఘ సభ్యులు బుధవారం రోజు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కైఆరె క్షత్రియ సంఘ మండల అధ్యక్షులు బూరుగుల సురేందర్ రావు, వెలికట్ట–ఆరెపల్లి గ్రామ ఆరెక్షత్రియసంఘ అధ్యక్షుడు ఇంగాల ముత్యంరావు ఆధ్వర్యంలో కుల బంధువులతో కలిసి రాజీవ్ రహదారి పక్కన ఆరెపల్లి రోడ్డులో భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బూరుగుల మానస సురేందర్ రావు , ఆరె క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు మన్నెం భూపతి రావు లు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నాని మాట్లాడుతూ ఉమ్మడి వెలికట్ట గ్రామపంచాయతీలో సుమారు150 కుటుంబాలు ఉన్నాయి అన్నారు. మన కుల దైవంగా భావించే వీరుడు ఛత్రపతి శివాజి విగ్రహ స్థాపనకు మనమంతాకలిసి ముందుకు రావడం చాలాసంతోషంగా ఉందన్నారు.మన భావి తరాలకు శివాజీ చరిత్రను తెలిజెయాల్సిన అవసరం మన పైన ఉంది కాబట్టి అన్ని ప్రాంత కుల భాందువులు ఇలాంటి గొప్పపనులకు ఎప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్క ఆరెక్షత్రియుడు కలిసికట్టుగా ఉండేందుకు ఇలాంటి సందర్భాలు నిదర్శనంగా నిలుస్తాయన్నారు.ఫిబ్రవరి19 న శివాజీ జయంతి రోజు మాకు సహకరించిన నాయకులు, అధికారులు, బందుజనాల మధ్య సంతోషకరమైన వాతావరణంలో శివాజీ విగ్రహ స్థాపన పండగను జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండ్ర శ్రీనివాస్ రావు, రవీందర్ రావు , సావిలి బాబురావు, సావిలి పురుషోత్తం పటేల్, బూర్గుల నరేందర్ రావు ,నాల్గం మాదవరావు , ఇంగాల అనిల్ కుమార్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

మృతికి కారణమైన కేసులు లారీ డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష...

కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం తక్కల్లపల్లి గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో లారీ డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష విధిస్తూ కోరుట్ల న్యాయమూర్తి ఎన్ అరుణ్ కుమార్ తీర్పు వెల్లడించారు వివరాల్లోకి వెళితే తక్కల్లపల్లి గ్రామానికి చెందిన మోత్కూరి నరస గౌడ్ అనే వ్యక్తి తన సొంత ద్విచక్ర వాహనం హీరో హోండా ప్యాషన్ ప్లస్ (ఏపీ 15 ఎం 9636) పై 04 12 2017 న సాయంత్రం కోరుట్ల కి వెళ్లి తిరిగి వెళుతుండగా తక్కల్లపల్లి క్రాసింగ్ వద్ద ఉన్న కావేరి గార్డెన్ సమీపంలో జగిత్యాల నుంచి కోరుట్ల వైపు వెళ్తున్న వడ్ల లోడు లారీ (ఏపీ 25 యు 6261) డ్రైవర్ లక్ష్మణ్ అతివేగంగా ఆచాగ్రతగా నడుపుతూ నలుపు వద్ద కస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది ఈ ప్రమాదంలో నర్సాగౌడ్ కు తలకు కుడి భుజానికి తీవ్ర రక్త గాయాలు బాధితుని కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందారు ఈ కేసులో విచారణ పూర్తి చేసిన అనంతరం కోరుట్ల న్యాయమూర్తి ఎం అరుణ్ కుమార్ లారీ డ్రైవర్ నిజామాబాద్ పట్టణానికి చెందిన గండ్ల లక్ష్మణ్ కు పది నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు

అక్రిడిటేషన్ ఉంటేనే వాహనాలపై స్టిక్కర్

జగిత్యాల జనవరి 29 (వుదయం ప్రతినిధి) సమాచార పౌర సంబంధాల శాఖ నుంచి అధికారికంగా అక్రిడేటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ అని రాసుకోవాలని లేదా స్టిక్కర్లు వేసుకోవడాలని డీపీఆర్వో పల్లికొండ నరేష్ తెలిపారు అక్రిడిటేషన్ లేని వ్యక్తులు వాహనాల పై ప్రెస్ అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమన్నారు ఈ మేరకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు వాహనాలపై అనధికారికంగా ప్రెస్ స్టిక్కర్లు వేసుకున్నవారిని గుర్తించేందుకు తనిఖీలు చేస్తామని తెలిపారు

ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి...

కోరుట్ల మెట్ పెల్లి నామినేషన్ కేంద్రాలను పరిశీలన...

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్

కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఫామ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్.కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు

వెంకటేశ్వర స్వామి కల్యాణంలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఇట్టి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ రౌట్ల స్రవంతి ఉప సర్పంచ్ సురనేని అరుణ్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిన్పల్లి నత్యనారాయణ రావు శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

సిటీ పొల్యూషన్ డైరీస్: పట్టణ మహిళలు తమ జుట్టును ఎలా కాపాడుకోవచ్చు

డైసన్ (ఆఎబనీని) బ్యూటీ రీసెర్చ్ హెడ్ షాన్ లిమ్ మరియు సౌందర్య చర్మవ్యాధి నిపుణురాలు, ఐజాక్ లక్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ గీతికా మిట్టల్ గుప్తాల సలహాలతో..

హైదరాబాద్, నగరాల్లో నివసించే చాలా మంది మహిళలకు ఒకరోజు జుట్టు మెరుస్తూ కనిపిస్తే, మరుసటి రోజే జిగటగా, ప్రాణం లేనట్లుగా తయారవ్వడం ఒక నిరంతర పోరాటం. వాహనాల పొగ, దుమ్ము మరియు పొగమంచు స్కాల్ప్ (తల చర్మం) పై పేరుకుపోయి, వెంట్రుకల కుదుళ్లను మూసివేసి, జుట్టును బలహీనపరుస్తాయి."స్కాల్ప్ అనేది మీ చర్మం యొక్క పొడిగింపు వంటిది, ఇది ఆరోగ్యకరమైన జుట్టుకు పునాది," అని డాక్టర్ గీతికా మిట్టల్ గుప్తా తెలియజేస్తున్నారు. "కాలుష్య కారకాలు, నూనె మరియు చెమట పేరుకుపోయినప్పుడు, అవి కుదుళ్లను మూసివేసి, మంటను (తినిటశ్రీజీఎఎజీబితినీని) కలిగిస్తాయి. దీనివల్ల జుట్టు నిర్జీవంగా, చిక్కులుగా మారి త్వరగా చిట్లిపోతుంది."స్కాల్ప్ ఆరోగ్యాన్ని మహిళలు తరచుగా నిర్లక్ష్యం చేస్తారని షాన్ లిమ్ వ్యక్తంచేశారు. "జుట్టు యొక్క సహజమైన మెరుపు మరియు బలాన్ని కాపాడుకోవడానికి స్కాల్ప్ సున్నితత్వాన్ని సమతుల్యంగా ఉంచడం చాలా ముఖ్యం," అని ఆమె పేర్కొన్నారు. కాలుష్యం పెరుగుతున్న తరుణంలో, మీ దైనందిన అలవాట్లలో కొన్ని చిన్న మార్పులు చేయడం వల్ల జుట్టులో గొప్ప మార్పును చూడవచ్చు అని తెలిపారు.

మున్సిపల్ ఎన్నికకు రెండవ రోజు 84 నామినేషన్లు..

కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం 2వ రోజు మొత్తం 84 నామినేషన్లుకు 75 మంది నామినేషన్లు దాఖలయ్యాయి రెండవ రోజు అత్యల్పంగా 22వ వార్డులో ఆరు నామినేషన్లు దాఖలు కాగా 11వ వార్డులో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని సహాయ ఎన్నికల అధికారి అండ్ మున్సిపల్ కమిషనర్ జి రవీందర్ తెలిపారు

జనరల్ అబ్జర్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల జనవరి 29 (వుదయం ప్రతినిధి) రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ఖర్గాడే కాళీచరణ్ సుదామ రావు జగిత్యాల జిల్లాకు నియమించబడగా జగిత్యాల లోని అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు అనంతరం జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరిగే 5 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ పోలింగ్ కేంద్రాలు ఓటర్ల సంఖ్య ఎన్నికలకు సంబంధించిన అన్నిరకాల ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ ఆర్డీవో మధు సూదన్ డిపిఆర్వో పి నరేష్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి శ్రీనివాస్ గౌడ్ తహసీల్దార్ రాం మోహన్ తదితరులు ఉన్నారు

బిఆర్ఎస్ 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీర్జా జాన్ మొహమ్మద్.

సత్తుపల్లి జనవరి 29 (వుదయం ప్రతినిధి)సత్తుపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీఆర్ఎస్ తరపున మీర్జా జాన్ మొహమ్మద్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

అక్కమ్మ చెరువు తూము శుద్ధికరణ

జిన్నారం జనవరి 29(వుదయం ప్రతినిధి)జిన్నారం మున్సిపల్ కేంద్ర సమీపంలోని అక్కమ్మ చెరువు తూము వద్ద చెత్తాచెదారంతో కూడిపోయి ఉండడంతో స్థానిక రైతులు గ్రామస్తులు చర్చించుకొని సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. ఈ మేరకు కంప్రెషన్ మిషన్ సహాయంతో తూము నీటిని సాఫీగా తరలించేలా పోగైన చెత్త చెదారాన్ని మిషన్ సహాయంతో తొలగించారు. మిషన్ ఖర్చులను బిజెపి జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ రాజిరెడ్డి భరించారు. కాగా మిషన్ బాధ్యత మాత్రం రైతులే భరించాల్సి వస్తుందని దీనిపై ఇరిగేషన్ అధికారులు స్పందించాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు. చెరువుల కుంటల పరిరక్షణ బాధ్యతను గుర్తించి తగు విధంగా ఇరిగేషన్ అధికారులు సహకరించాలని కోరుతున్నారు.

రెండవ రోజు ప్రశాంతంగా జరిగిన నామినేషన్ ప్రక్రియ..

.కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలకు జరుగనున్న ఎన్నికలకు సంబంధించి రెండవ రోజు జనవరి 29వ తేది నాటి వరకు 483 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారుమున్సిపాలిటీల వారిగాధర్మపురి 50 జగిత్యాల 190 కోరుట్ల 91 మెట్ పెల్లి 109 రాయికల్ 43 మొత్తం 483

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామానికి కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా నిధులు మంజూరయ్యాయి ఐటీ నిధుల తో గుమ్లాపూర్ గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారం దగ్గర గల స్థలంలో నిర్మించబోయే కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి స్థానిక గ్రామ సర్పంచ్ రౌట్ల స్రవంతి ఉపసర్పంచ్ సూరినేని అరుణ్ రావు శ్రీ వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు...

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం...

ముఖ్య అతిథిగా జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్

కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం కోరుట్ల పట్టణ ఆర్టిఏ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఇట్టి శిబిరానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాల గురించి ప్రసంగించి రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించారని తెలిపారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను శాలువా లతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆర్టిఏ కార్యాలయ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ పార్టీలో చేరిన 8వ వార్డుకు చెందిన పలువురు ప్రముఖులు...

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి కోరుట్ల పట్టణ 8వ వార్డుకు చెందిన తోట గంగాధర్ మాజీ కౌన్సిలర్ హమీద్ తో పాటు పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ప్రజల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు

9వ వార్డులో చేరిన పలువురు యువకులు...

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల జనవరి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి కాంగ్రెస్ పార్టీకి చెందిన విరబత్తిని దశరథం తో పాటు రవ్వూ శ్రీకాంత్ సుమారు 40 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర శిల్పా ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నూతనంగా పార్టీలో చేరిన యువకులకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు యువతే భవిష్యత్తు అని యువకుల భాగస్వామ్యంతోనే రాష్ట్రం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులే యువతను ఆకర్షిస్తున్నాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు ప్రజల విశ్వాసం యువత మద్దతుతో బీఆర్ఎస్ పార్టీ కోరుట్లలో మరింత బలపడుతోందని, రానున్న ఎన్నికల్లో ఘన విజయం

సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు కోరుట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ 9వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర శిల్పారావు టిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు నూతనంగా పార్టీలో చేరిన యువకులు తదితరులు పాల్గొన్నారు

నామినేషన్ ప్రక్రియ పగడ్బంధీ గా నిర్వహించాలి...

నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలన...

జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల జనవరి 29 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగంగా నోటిస్ బోర్డుపై ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో ఏ ఆర్వో ల విధులను క్షుణ్ణంగా వివరించారు అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించాలని సూచించారు అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ డిపివో మదన్ మోహన్ మున్సిపల్ కమిషనర్ స్పందన తహసీల్దార్ రాం మోహన్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసా లేదు

- మాజీ మంత్రి హరీష్ రావు
- రైతు బంధు, బోనస్, పంట నష్టం పరిహారం వెంటనే విడుదల చేయాలి

వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 29:

కాంగ్రెస్ పాలనలో రైతులకు పెట్టుబడి సాయం లేకుండా పోయిందని, రైతు భరోసా ఎప్పుడు, ఎంత ఇస్తారన్న స్పష్టత కూడా లేదని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు విమర్శించారు. బ్రేకులు లేని బస్సులా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. ఈరోజు సిద్దిపేట మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కందులకు క్వింటాల్‌కు రూ. 8,000 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. దళారుల మోసాలకు గురికాకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలో నూనె గింజలు, పప్పు దినుసుల కొరత ఉందని, అందువల్ల వరికి ప్రత్యామ్నాయంగా సన్‌ఫ్లవర్, ఆయిల్ పామ్, పప్పు దినుసులు సాగు చేస్తే భూసారం పెరిగి, చీడపీడలు తగ్గి, రైతులకు అధిక లాభాలు వస్తాయని చెప్పారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోందని పేర్కొన్న హరీష్ రావు, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ఎరువుల కోసం మళ్లీ చెప్పులు లైన్లో పెట్టే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం సబ్సిడీలకు కోత విధిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఎరువుల కొరత రాలేదని, కరోనా, నోట్ల రద్దు వంటి సంక్షోభాల్లో కూడా రైతులు ఇబ్బంది పడలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు తెల్లవారుజామునే లైన్లలో నిలబడే చీకటి రోజులు తిరిగి వచ్చాయని ఆరోపించారు. ఫిబ్రవరి వచ్చినా రైతు బంధు జాడ లేదని, యాసంగి సాగు కీలక దశలో ఉన్నా పెట్టుబడి సాయం అందడం లేదని అన్నారు. కేసీఆర్ హయాంలో డిసెంబర్‌కే రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమయ్యేవని గుర్తు చేశారు. రైతు భరోసా ఎప్పుడు, ఎంత, ఎన్ని ఎకరాలకు ఇస్తారన్న దానిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. మెదక్ జిల్లాలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, సింగూరు, గణపురం ప్రాజెక్టుల కింద మొత్తం 70 వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారని తెలిపారు. రైతులకు నీళ్లు లేవని చెబుతూనే బీరు ఫ్యాక్టరీలకు మాత్రం నీళ్లు సమృద్ధిగా ఇస్తున్నారని విమర్శించారు. రైతుల కంటే బీరు ఫ్యాక్టరీల ఓనర్లే ప్రభుత్వానికి ముఖ్యమా? అని ప్రశ్నించారు. వానాకాలంలో వడగండ్ల వానతో పంట నష్టపోతే ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఏడాది గడిచినా ఒక్క పైసా కూడా ఇవ్వలేదని అన్నారు. బోనస్ సగం మందికే ఇచ్చారని, గత యాసంగి బోనస్ రూ.1,100 కోట్లు ఇంకా పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ప్రభుత్వానికి రైతుల గోడు పట్టడం లేదని, రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. తక్షణమే పెండింగ్ రైతు బంధు నిధులు విడుదల చేయాలని, వానాకాలం, యాసంగి బోనస్ చెల్లించాలని, వడగండ్ల వాన, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

సెంటిమెంట్ దేవుని బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



- తెలంగాణ మలిదశ ఉద్యమంలో జాతీయస్థాయిలో ప్రసిద్ధి
- కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 29:

సిద్దిపేట జిల్లా సంగునూరు మండలం కోనాయిపల్లిలో సెంటిమెంట్ దేవునిగా ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సుమారు ఎనిమిది దశాబ్దాల కిందట సిద్ధిపేట జిల్లా సంగునూరు మండలం కోనాయిపల్లిలో వెంకటేశ్వర స్వామిని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి భక్తుల పాలిట కొంగు బంగారంగా వెంకటేశ్వర స్వామి ఆలయం వెలుగొందుతోంది. నేటి నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సెంటిమెంట్ దేవునిగా తెలంగాణ ఉద్యమ సమయంలో జాతీయ స్థాయిలో విశేష ప్రాచుర్యం పొందారు. ఉద్యమ సమయంలో తీసుకున్న నిర్ణయాలన్నీ ఈ దేవాలయంలో మొదట పూజ చేసిన తర్వాత కావడం విశేషం. తెలంగాణ మలిదశ ఉద్యమం 2001లో టీఆర్ఎస్ ఏర్పాటుతో ప్రారంభమై ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ 2001 ఏప్రిల్ 27 వ తేదీన కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే హైదరాబాద్ వెళ్ళి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని స్థాపించారు.

పసరు వెంకటేశ్వరుడిగా ప్రసిద్ధి చెంది...

ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మితమైన ఆలయంలో విశేష ప్రాచుర్యం పొందిన వెంకటేశ్వర స్వామి మొదట్లో పసరు మందు వెంకటేశ్వరుడిగా పేరు పొందారు. కోనాయిపల్లి గ్రామానికి చెందిన గూడెపు ఎల్లారెడ్డి అనే వ్యక్తికి వెంకటేశ్వరుడు కలలో కనిపించి వివిధ రోగాల నివారణకు చెట్ల పసరు మందు గురించి చెప్పి అంతర్ధానం అయ్యాడట. వెంటనే మెలకువ వచ్చిన ఎల్లారెడ్డి తనకు కలలో చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం అడవికి వెళ్ళి చెట్ల ఆకులు, బెరడు సేకరించి ప్రజలకు అందివ్వడం ప్రారంభించారు. ఈ మందును స్వీకరించిన వారి రోగాలు నయమవడంతో మందుకు గిరాకీ పెరిగింది. మొదట్లో పసరు మందును ఉచితంగా అందించారు. దూర ప్రాంతాల నుంచి రోగులు రావడంతో రద్దీ పెరిగింది. దీంతో కోనాయిపల్లి పసరు మందు కోనాయిపల్లిగా ప్రసిద్ధి చెందింది. రద్దీని క్రమబద్ధీకరించేందుకు గ్రామస్తులు సమావేశమై పసరు మందుకు రుసుము వసూలు చేశారు. అలా వసూలైన సొమ్ముతో కోనాయిపల్లిలో ఎనిమిది దశాబ్దాల కిందట వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. అప్పటి నుంచి మాఘమాసం శుద్ధ ద్వాదశి నుంచి మూడు రోజులు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.

కేసీఆర్ సెంటిమెంట్ ఆలయం.. జాతీయ స్థాయిలో ప్రసిద్ధి

ఎనిమిది దశాబ్దాలుగా భక్తులు కోరికలు తీర్చే కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సెంటిమెంట్ దేవునిగా విశేష ప్రాచుర్యం పొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ఆలయం జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి చెందింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1985 సంవత్సరంలో రాష్ట్ర శాసన సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కేసీఆర్ కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో నామ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద పెట్టి, పూజలు చేసి వెళ్ళి సిద్ధిపేట స్థానం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా నామినేషన్ వేసి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి కేసీఆర్ ఏ పని అయినా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే ప్రారంభించడం అనవాయితీగా మారింది. ప్రతి ఎన్నికల్లో ఈ ఆలయంలో పూజలు చేసిన తరువాతనే నామినేషన్ వేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కరవు మంత్రిగా, రవాణా శాఖ మంత్రిగా, శాసన సభ ఉపసభాపతిగా పని చేశారు. ఈ పదవుల్లో బాధ్యతలను తీసుకునే ముందు ఈ ఆలయంలోనే పూజలు చేశారు. 2001 ఏప్రిల్ 27 వ తేదీన ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే శాసన సభ ఉపసభాపతి పదవికి, శాసన సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమించేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ ఎస్)ని స్థాపించారు. హైదరాబాద్ లోని జల దృశ్యం కేంద్రంగా కే సీ ఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ఆధ్వర్యంలో 13 ఏళ్ల పాటు ఉద్యమం కొనసాగి 2014లో తెలంగాణ ఉద్యమం కొనసాగింది. ఉద్యమ సమయంలో తీసుకున్న కీలక నిర్ణయాలన్నీ ఈ ఆలయంలో పూజలు చేసిన తరువాతనే తీసుకోవడంతో సెంటిమెంట్ దేవాలయంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శాసన సభకు జరిగిన ప్రతి ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులు అందరూ ఈ దేవాలయంలో పూజలు చేసిన తరువాతనే నామినేషన్ వేశారు. 2001 లో సిద్ధిపేట స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ప్రచారానికి వచ్చిన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కూడా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం అన్వాయితీగా వస్తోంది.

ప్రత్యేక రాష్ట్రంలో నూతనంగా నిర్మితమై..

తెలంగాణ ఉద్యమానికి సెంటిమెంట్ దేవాలయంగా ప్రఖ్యాతి పొందిన కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో రెండు సార్లు 2018, 2023 సంవత్సరాల్లో సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కేసీఆర్ ఆకాంక్షల మేరకు ఆగమ శాస్త్ర నియమాలకు అనుగుణంగా పాత ఆలయం స్థానంలో విశాలమైన దేవాలయాన్ని నూతనంగా నిర్మించారు. రాజగోపురం, విశాలమైన ఆలయ మండపం, స్వామి వారి గర్భగుడి, పద్మావతి అమ్మవారు, గోదాదేవి ఆలయాలను నిర్మించారు. స్వామివారి గర్భగుడికి ఎదురుగా గరుత్మంతుడి ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో ప్రత్యేకంగా ఆంజనేయుడిని ప్రతిష్ఠించారు. మండపానికి రాజగోపురానికి మధ్య ఎత్తయిన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ప్రత్యేకంగా హోమగుండం నిర్మించారు. ఆలయం వెనుక వైపు గ్రామంలో ఆలయానికి సంబంధించిన రెండెకరాల స్థలంలో స్వామివారి కళ్యాణమండపాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.నాలుగు కోట్లను వెచ్చించారు.

మూడు రోజులు బ్రహ్మోత్సవాలు

పునర్నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చతుర్థ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యహవాచనం, అంకురార్పణ, రక్షాబంధనం, ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, నిత్య హోమం నిర్వహిస్తారు అనంతరం మధ్యహ్నం 12 గంటలకి శ్రీభూనీళా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం ఆరు గంటల నుండి ద్వారతోరణ ధ్వజకుంభారాధన నిత్య హోమం తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు చేపడతారు. ఈనెల 31వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుండి అభిషేకం ద్వారతోరణ ధ్వజ కుంభారాధన, సుదర్శన హోమం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం ఏడు గంటల నుండి నిత్యహోమం, మంగళ శాసనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతారు. ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉదయం ఆరు గంటల నుండి స్వామి వారికి అభిషేకం, నిత్య హోమం, మహా పూర్ణాహుతి, బలిహరణం, చక్రస్నానం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి ద్వాదశారాధన, సప్తవర్ణాలు ఏకాంత సేవ ఆశీర్వచనం ఉత్సవ సమాప్తి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడు రోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మున్సిపల్ పోరు బరిలో గంధం ఆంజనేయులు

- 1వ వార్డ్ నుండి నామినేషన్ దాఖలు
- విజయం ఖాయం అంటున్న వార్డు ప్రజలు

మంథని, జనవరి 29 (వుదయం ప్రతినిధి):

మంథని మున్సిపల్ పరిధిలోని ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. మున్సిపల్ పరిధిలో 13 వార్డులు ఉన్నాయి. 1వ వార్డు నుండి గురువారం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన గంధం ఆంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు. గతంలో ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. కరోనా సమయంలో గంధం ఆంజనేయులు తన కుమారుడితో కలిసి కరోనా బాధితులకు ఉచితంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. గణపతి నవరాత్రులు ఉత్సవాలలో భక్తులకు విశిష్ట సేవలు అందజేశారు. రాముని కళ్యాణం కార్యక్రమాన్ని అన్నీ తానై మనం యూత్ సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేద ప్రజలకు ఉచితంగా ఫోటో పంపిణీ చేసేవారు. మొదటి వార్డులో స్థానికుడు కావడం ఆయనకు కలిసొచ్చే అంశం. వార్డులో ప్రతి ఇంటి పెద్ద బిడ్డగా ఉంటానని, అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈసారి తప్పకుండా ఆయనను గెలిపించుకుంటామని 1వ వార్డు ప్రజలు ముక్తకంఠంగా పేర్కొంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని, ప్రతి ఇంటికి ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆశీస్సులతో మున్సిపల్ పరిధిలో ఒకటవ వార్డ్ లో బరిలో ఉన్నాని, వార్డు ప్రజలంతా ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. గంధం ఆంజనేయులు గెలుపు ఖాయమని 1వ వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు.

మున్సిపల్ పోరులో ' వార్డు ఆడబిడ్డ' భాగ్యలక్ష్మి

- సేవకురాలిగా అండగా ఉంటా.. ఆశీర్వదించండి: పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి

మంథని, జనవరి 29 వుదయం, ప్రతినిధి :

మంథని మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో 11వ వార్డులో రాజకీయ సందడి పతాక స్థాయికి చేరింది. బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి గురువారం 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారి ఆశీస్సులతో బరిలోకి దిగుతున్న ఆమెకు వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.

అనుభవం.. ప్రజాసేవ:

భాగ్యలక్ష్మి గారికి రాజకీయాల్లో మంచి అనుభవం ఉంది. గతంలో ఉప సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో ఆమె వార్డు అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారు. ఆ అనుభవంతోనే ఇప్పుడు మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆమె భావిస్తున్నారు.

ప్రజల గుండెల్లో చోటు:

నామినేషన్ దాఖలు చేసిన అనంతరం భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ.. "నేను మీ ఇంటి ఆడబిడ్డను. నాయకురాలిగా కంటే మీ అందరికీ అందుబాటులో ఉండే ఒక సేవకురాలిగా పనిచేయడమే నా లక్ష్యం. గతంలో ఉప సర్పంచ్‌గా మీరిచ్చిన సహకారం మరువలేనిది. అదే నమ్మకంతో ఈ ఎన్నికల్లో కూడా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను" అని ప్రజలను అభ్యర్థించారు.

గెలుపు దిశగా భాగ్యలక్ష్మి:

వార్డులో భాగ్యలక్ష్మి గారి పట్ల సానుకూల పవనాలు వీస్తున్నాయి. "ఆమె అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తారు.. ఈసారి ఆమె గెలుపు ఖాయం" అని 11వ వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆమె గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

సజావుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

రామగుండం, జనవరి- 29 (వుదయం) :

పురపాలక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారక్ నగర్, సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 60 డివిజన్ లకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం రామగుండంలో 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని, పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, జనవరి 31న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి సరిగ్గా

నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్ తిరస్కరించిన అభ్యర్థులు ఫిబ్రవరి 1న సాయంత్రం 5 గంటల వరకు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని, సదరు అప్పీల్స్ ను ఫిబ్రవరి 2న పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 3 సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పైన అవగాహన కలిగి ఉండాలి

మంథని జనవరి 29 (వుదయం ప్రతినిధి):

ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని పెద్దపెల్లి జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ .. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పైన అవగాహన కలిగి ఉండడం మంచిదని ఆయన పేర్కొన్నారు. రోడ్డు దాటే క్రమంలో జీబ్రా కాసింగ్ వాడాలని, మైనర్లు ద్విచక్ర వాహనాలను నడప రాదని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భరత్ రెడ్డి, పోచయ్య, మాధవి, ఉమా మహేష్, కేశవ్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గపు పరాకాష్ట

- రేవంత్ రెడ్డి పతనం ప్రారంభమైంది - తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతున్నారు
- గజ్వేల్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్, జనవరి 29, (వుదయం ప్రతినిధి) :

ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీల అమలులో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కక్షపూరిత విచారణలు చేస్తోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ ఫేక్ విచారణలని కొట్టిపారేశారు. కేసీఆర్ పెట్టిన బిక్షకేసీఆర్ గారు తెలంగాణ సాధించకపోతే రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి కుర్చీ ఎక్కడిది? ఆయన పెట్టిన బిక్ష వల్లే నేడు రేవంత్ ఈ పదవిలో ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని, 24 గంటల కరెంటు లేక, యూరియా దొరకక, రైతుబంధు, రుణమాఫీ అందక రైతులు అగమ్యగోచర స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లు గడుస్తున్నా ఒక్క ఎకరానికి కొత్తగా సాగునీరు అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. పాలన గాలికి.. ముఖ్యమంత్రికి రాష్ట్ర అభివృద్ధి కంటే కేసీఆర్, హరీష్ రావుల పేర్లు జపిస్తూ పైశాచిక ఆనందం పొందడంపైనే శ్రద్ధ ఉందని, ఆయన ప్రవర్తన మతిభ్రమించినట్లుగా ఉందని విమర్శించారు. ఫోన్ టాపింగ్ అనేది కేంద్ర సంస్థల పరిధిలో ఉంటుందని తెలిసినా, పనికిమాలిన విచారణలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్ వెంటే ఉన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్‌తో పాటు తెలంగాణ అంతటా గులాబీ జెండా ఎగరడం ఖాయం. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్ళు తెరిచి హామీలు నెరవేర్చాలి, లేదంటే ప్రజలు అడుగడుగునా కాంగ్రెస్‌ను అడ్డుకుంటారు అని కొనియాడారు.

అట్టహాసంగా "గోపు" మల్లారెడ్డి నామినేషన్

కరీంనగర్ ,జనవరి 29 (వుదయం ప్రతినిధి):

కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. డివిజన్ ప్రజలు పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ అలుగునూరు నుంచి ఎన్టీఆర్ విగ్రహం, కోతి రాంపూర్, కమాన్ చౌరస్తా మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది.

ర్యాలీ ప్రారంభ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజలు మార్పుకు నాంది పలుకాలని కోరారు. ఎమ్మెల్యేగా తాను ఈ గ్రామానికి ఎంతో చేశానని, ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయని, ఆ పనులు పూర్తిచేసే పూచీ నాదేనన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న అలుగునూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బాధ్యత తనదేనన్నారు. ఇక నుంచి ఆ బాధ్యతను మల్లన్నకు అప్పగించాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అలుగునూర్ ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని కోరారు. మల్లారెడ్డి గురించి అలుగునూరు ప్రజలకు కొత్తగా తాను చెప్పాల్సింది ఏమీ లేదని, పట్టుదలతో పనులు సాధించుకోగలిగే సత్తా మల్లారెడ్డికి ఉందని పేర్కొన్నారు. మల్లారెడ్డిని గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎనిమిదవ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ గౌడ్, కంది అశోక్